ఈనాడు



మాట్లాడుతున్న డా.ఇహోర్ పాల్ట్‌సా, రాజారామ్

# బంజారాహిల్స్‌లో విదేశీ వైద్య విద్య మేళా

**బంజారాహిల్స్, న్యూస్‌టుడే:** మధ్యతరగతి వర్గాల విద్యార్థులకూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యవిద్య అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తున్నామని బెలారస్ దేశంలోని గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ (జీఎస్ఎంయూ) వైస్ డీన్ డా.ఇహర్ పాల్ట్‌సా పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లోని హోటల్ ఫార్చ్యూన్ వల్లభలో జీఎస్ఎంయూ ఆధ్వర్యంలో మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్స్ సహకారంతో విదేశీ విద్యామేళాను శనివారం నిర్వహించారు. ఇహర్ పాల్ట్‌సా మాట్లాడుతూ రష్యా, పోలెండ్ దేశాల సరిహద్దుగా బెలారస్ ఉందన్నారు. విదేశీ వైద్యవిద్య, ఆ ప్రాంతంలోని భద్రత, సౌకర్యాలు, అందుబాటులో ఖర్చు అంశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. వైద్యవిద్యను అభ్యసించాలని ఆసక్తి కలిగిన విద్యార్థులకు జీఎస్ఎంయూ ఆహ్వానం పలుకుతుందన్నారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాయిదా పద్ధతిలో ఫీజు చెల్లించే సౌకర్యం ఉందన్నారు. మెడికో ఆబ్రాడ్ కన్సల్టెంట్స్ మేనేజింగ్ పార్టనర్ రాజారామ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో లక్షకు పైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాశారని.. సీట్లు మాత్రం దాదాపు 8,500 మాత్రమే ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో మధ్యతరగతి విద్యార్థులు విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించేలా ఉన్న అవకాశాలను వివరిస్తున్నామన్నారు.

Page No:- 7, Date: 17/06/2018, Sunday